శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు బుధవారం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీరామ నవమి పర్వదినాన్ని భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని అకాంక్షించారు. శ్రీరాముడు కష్టాల్లో మనె నిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి విజయం సాధించారని శ్రీరాముణ్ని అదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. శ్రీరాముని అనుగ్రహంతో అన్ని రంగాల్లో పురోభివృద్ధిని సాధించాలని..ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం సంతోషంగా ఉందన్నారు. మండుటెండ్లలో సైతం చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు మత్తళ్లు దూకుతున్నాయన్నారు. సిద్దిపేట ప్రాంతం సస్యశ్యామలంగా విరాజిల్లాలని అ భగవం తున్ని ప్రార్థించినట్లు తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని వేడుకగా జరుపుకో వాలని.. ప్రజలందరూ అనందోత్సాహాల మధ్య సుఖ:సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

బావిలో సంగిల్ ఫేజ్ మోటార్ దించడానికి వెళ్లి ఇద్దరు యువకులు మృతి

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 29, ప్రభాతవార్త:

బావిలో సంగిల్ ఫేజ్ మోటార్ దించడానికి వెళ్లి ఇద్దరు యువకులు ప్రమాదశాత్తు అందులో పడి మృతి చెందారు. ఈ ఘటన మంగళవారం మెదక్ జిల్లాలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో జరిగింది. ఇబ్రహీం పూర్ గ్రామానికి చెందిన మైసమ్మగారి స్వామి, బాయికాడి ప్రవీణ్ అనే ఇద్దరు యువకులు మరో ఇద్దరితో కలిసి బావిలో మోటారును దించడానికి వెళ్లారు. మరో ఇద్దరు యువకులు పైనే ఉండగా.. స్వామి, ప్రవీణ్‌లు బావిలో మోటార్ దించడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ప్రమాదశాత్తు అదుపు తప్పి ఇద్దరూ బావిలో పడి మృతి చెందారు. వారితో పాటే వెళ్లిన యువకులు ఇచ్చిన సమాచారంతో గ్రామస్థులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మోటార్లతో బావిలోని నిటిని బయకుట పంపించి ఇద్దరి మృతదేహాలను బయలకు తీశారు. రెండు రోజుల క్రితమే స్వామి నిశ్చితార్థం అయిందని గ్రామస్థులు తెలిపారు. ఇంతలోనే ఈ ప్రమాదం జరగడంతో అతడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

పార్టీ కండువాలు కప్పుతున్న మంత్రి హరీష్ రావు

దుబ్బాకలో బిజెపికి షాక్

బిఆర్ఎస్ తీర్థంపుచ్చుకున్న బిజెపి నాయకులు, కార్యకర్తలు

దుబ్బాక, మార్చి 29, ప్రభాతవార్త : దుబ్బాక పట్టణంలో ధర్మాజిపేట బిజెపి శక్తి కేంద్రం ఇంచార్చీ పోసరిగాళ్ల రాజు, బూత్ అధ్యక్షులు పుల్లూరి ప్రవీణ్, జంగపెల్లి రాజిరెడ్డి, 8 వ వార్డు బిజెపి సీనియర్ నాయకులు గడ్డం జ్యోతిరాజ్, 70 మంది యువకులు బిజెపి పార్టీకి రాజీనామ చేసి బుధవారం ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి అధ్వర్యంలో మంత్రి హరీష్ రావు సమక్షంలో సిద్దిపేట పట్టణంలో మంత్రి క్యాంఫ్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చెరడం జరి గింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హమీలను మరిచి ఎమ్మెల్యే రఘునంధన్ రావు అభివృద్ధిలో పూర్తిగా విఫలమయ్యారని పార్టీ సిద్దాంతాలు నచ్చకనే పార్టీకి రాజీ నామా చేసి బిఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డి అధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గం అన్నిరం గాల్లో అభివృద్ధి చెందుతుంని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు బత్తుల స్వామి, దీవిటి కనకయ్య, దుబ్బాక బాలకిషన్ గౌడ్, బక్కి వెంకటయ్య, బిఆర్ఎస్ నాయకలు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల కోసం ఎన్నో చట్టాలు

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి

నర్సాపూర్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్,మార్చి 29, ప్రభాతవార్త: ప్రభుత్వం మహిళలలకోసం ఎన్నో చట్టాలు చేపట్టిందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణ మండపంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎరిస్ ఎన్జివోస్ సంయుక్తంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కమిషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ హజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పౌష్టికా హరం తిసుకోవాలని, ప్రభుత్వం పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్ల ద్వారా గ్రామాలలో చిరు దాన్యాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో గర్భిణీ, బాలింతలకు పిల్లలకు అంగన్‌వాడీ టీచర్లు ఆయాలు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని అన్నారు. ప్రభుత్వం మహిళల కోసం అనేక చట్టాలను తీసుకోచ్చిందని, వాటిపట్ల ప్రతి ఒక్కరికి అవగా హన కల్గిఉండాలన్నారు. అయితే వివిధ రంగాలలో మంచి సేవలు అందించిన మహిళలకు, మహిళా ఉద్యోగులకు సర్టిఫికెట్లను అందిం చారు.అనంతరం విద్యార్థులు చేపట్టిన ఫ్యాషన్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్ర మంలో టిఎస్‌సిడబ్ల్యూ సెక్రటరి కృష్ణవేణి, సిడిపివో హేమ భార్గవి, ఎంపీపీ వెంకట నర్సింగరావు, జడ్పిటిసి బబ్యా నాయక్, ఎంఈవో బుచ్చానాయక్, సూపర్‌వైజర్ సరళ, ఎన్జీవో సభ్యురాలు సరిత, అంగ్‌వాడీ టిచర్లు పాల్గొన్నారు.

మూడవరోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ దీక్షలు

మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి సంఘీభావం

**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 29, ప్రభాతవార్త ఃఃః

తైబజార్ వేలంపాట నిర్వహిస్తున్న కారోబార్ ఎల్లం

తైబజార్ వేలం

కౌడిపల్లి, మార్చి 29, ప్రభాతవార్త: కౌడిపల్లి గ్రామ పంచాయతీకి 2023-24 సంవత్సరానికిగాను తైబజార్ రూ.6.15 లక్షలకు బర్ల క్రిష్ణ వేలంపాట ద్వారా దక్కించుకున్నారు. బుధవారం కౌడిపల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర్లురెడ్డి ఆధ్వర్యంలో కూరగాయల సంతకు తైబాజర్ వేలంపాట వేయగా 16 మంది పాల్గొన్నారు. వేలంపాటలో అందరికికంటే ఎక్కువగా రూ. 6.15 లక్షలకు పాడి బర్ల క్రిష్ణ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లురెడ్డి మాట్లాడుతూ, వేలంపాటలో తైబజార్ దక్కించుకున్న పాటదారుడు సకాలంలో డబ్బులు చెల్లించాలన్నారు. ఈసొమ్ముతు గ్రామాభివృద్ధికి ఉపయోగిస్తామని ఆయన తెలపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రం శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, కారోబార్ ఎల్లం, వార్డు సభ్యులు, వేలంపాటదారులు పాషా, గౌండ్ల శేఖర్, నర్సింలుగౌడ్, కూరగాయల వెంకటేశం, గోల మల్లేశం, పొన్నం మనోహర్‌గౌడ్, గొల్ల బండప్ప, చంద్రం సుభాష్ గౌడ్, డబ్బి మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేటలో పోషణ పక్వాడ్

పాపన్నపేట, మార్చి 29, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ పాపన్నపేట సెక్టార్ సూపర్‌వైజర్ మంజుల మాట్లాడుతూ పోషక ఆహారంతో ఆరోగ్యం నిలకడగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలతో వండిన వంటకాలను కిశోర బాలలకు, గర్భిణీలకు, బాలింతలు వడ్డిస్తూ చిరుధాన్యాలతో చేసిన వంటకాలను భుజిస్తే కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు చిరుధాన్యాలతో కూడిన వంటలను, ఆకుకూరలను, పండ్లను నిత్యం భోజనంలో భుజించాలన్నారు. భోజనం చేసేముందు చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు లక్ష్మీ, శ్రీదేవి, శివరాణి, పుష్పలత, బసమ్మ, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

సైబర్ నేరాలపై అవగాహన నిర్వహిస్తున్న దృశ్యం

పాపన్నపేట, మార్చి 29, ప్రభాతవార్త: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎఎస్ఐ సంగన్న, ఉపాధ్యాయులు నరేందర్, నాగరాజు సూచించారు. బుధవారం పాపన్నపేటలోని ఉన్నత పాఠశాల, కేజీబీవి పాఠశాలల్లో విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు నరేందర్, నాగరాజులు ఆన్‌లైన్‌లో శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ అపరిచితుల ఫోన్‌కు రెస్పాండ్ కావద్దని, ఫోన్‌కు వచ్చే లింక్‌లకు దూరంగా ఉండాలని, ఓటిపిలు ఇతరులతో పంచుకోకూడదన్నారు. విద్యార్థులు సైబర్ నేరాలపై కుటుంబ సభ్యులు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వీరప్ప, సబైర్ అంబాసిడర్లు, ఉపాధ్యాయులు, వెంకటేశం, రమేష్ చౌదరి స్వామి, కేజీబీవి ఉపాధ్యాయులు రేణుక, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

31న పదోతరగతి ప్రశ్నాపత్రాలు తీసుకోండి : తపస్

సమావేశంలో మాట్లాడుతున్న తపస్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 29 ప్రభాతవార్త: పట్టణంలోని తపస్ కార్యాలయంలో బుధవారం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ నవమి రోజున పదవ తరగతి 2వ సెట్ ప్రశ్నాపత్రాలను పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు ఆయా మండల పోలీస్‌స్టేషన్ల వద్ద ఈ నెల 30వ తేదీన తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు ఉన్నాయని, కానీ ఆ రోజు శ్రీరామ నవమి పండుగ ఉన్నందున అందరూ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటారని, మరుసటి రోజుకు మార్చాలని తపస్ మెదక్ జిల్లా పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నర్సింలు, మధుమోహన్, జ్ఞానేశ్వర్, శ్రీకాంత్‌ఎడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 29 ప్రభాతవార్త: టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఆ పార్టీ శ్రేణులు మెదక్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మెదక్ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి అప్జల్, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు బొజ్జ పవన్‌లు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9 నెలల కాలంలోనే అధికారంలోకి తెచ్చిన గొప్ప నేత అని కొనియాడారు. పేదలకు రూపాయికి కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. నేడు బీఆర్ఎస్ పార్టీలో ఉన్నవారంతా టీడీపీలో శిక్షణ పొందినవారే అన్నారు. అనంతరం హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ టీడీపీ ప్రతినిధుల సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ అధ్యక్షులు కరీం, మండల అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, హవేళిఘనపూర్ మండల అధ్యక్షులు దమ్ము యాదగిరి, టీడీపీ ప్రచార కార్యదర్శి కరుణాకర్, మాజీ సర్పంచి రాజమల్లు, వెంకటేశం, దుర్గప్రసాద్, వెంకటేశం, అల్లుడు శ్రీను, గోపాల్, యాదగిరి, పోచయ్య, మాణిక్యదాసు తదతరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన

వెల్దుర్తి, మార్చి 29 ప్రభాతవార్త: మండలపరిధిలోని నాగ్సాన్‌పల్లి గ్రామంలో బుధవారం అంగన్వాడీఉపాధ్యాయుల ఆధ్వర్యంలో చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వవహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ పౌష్టికాహారంతోను తల్లీబిడ్డ క్షేమంగా ఉంటారన్నారు. పౌష్టికా హారం, చిరుధాన్యాలతో కలిగే లాభాల గురించి సర్పంచి పెంటయ్య వివరిం చారు. అనంతరం చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలోనే ఆదర్శ సొసైటీగా మహమ్మద్‌నగర్ సొసైటీ

చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్‌రెడ్డి

మాట్లాడుతున్న బాన్సువాడ గోవర్ధన్‌రెడ్డి

కౌడిపల్లి, మార్చి 29, ప్రభాతవార్త: ఉమ్మడి మెదక్‌జిల్లాలోనే మహమ్మద్‌నగర్ ప్రాథమిక సహకార సంఘాన్ని ఆదర్శ ఎ గ్రేడ్ సొసైటీగా తీర్చిదిద్దిన చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్‌రెడ్డికి వైస్ చైర్మన్ చిలుముల చిన్న చిన్నంరెడ్డి, డైరెక్టర్లు అభినందనలు తెలియజేశారు. బుధవారం మహమ్మద్ నగర్ సొసైటీ భవనంలో గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మహాజన సభ జరిగింది. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో 114 సొసైటీలలో మహమ్మద్‌నగర్ సొసైటీని మూడవ స్థానంలో నిలిచిందన్నారు.సొసైటీని స్థాపించి నేటికి 101 ఏళ్లు అని, ప్రస్తుతం రూ.99.50 లక్షల లాభాల్లో ఉండగా, డిపాజిట్లు రూ.78,32,150, సభ్యులు 3166 మందికాగా, సభ్యత్వ వాటా కింద రూ.1,18,03,376 ఉండడం గర్వంగా ఉందని చెప్పారు. సొసైటీకి సొంత భవన నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. 16 వరి కొనుగోలు కేంద్రాల ద్వారా అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. అలాగే 2021-22 సంవత్సరానికిగాను రూ.5.64 లక్షల లాభం వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.సొసైటీలో రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో నాగుసాన్‌పల్లి సర్పంచ్ ఎల్లం, సొసైటీ సిఈఓ దుర్గయ్యగౌడ్, సిబ్బంది విష్ణు, సుధాకర్, ఇట్టబోయిన కృష్ణ, ఆయా గ్రామాలకు చెందిన సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు భద్రాద్రి తలంబ్రాలు

పెద్దశంకరంపేట, మార్చి 29 ప్రభాతవార్త: ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా భక్తులకు భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలను అందించడం జరుగుతుందని నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మార్కెటింగ్ అధికారి మారుతి తెలిపారు. బుధవారం ఆయన పెద్దశంకరంపేటలో పర్యటించి పలువురు భక్తులతో భద్రాద్రి తలంబ్రాలను బుకింగ్ చేయించారు. 2వ తేదీవరకు బుకింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. పెద్దశంకరంపేట లాజిస్టిక్ పరిధిలో మొత్తం 500 లకు పైగా బుకింగ్‌లు సేకరించామని, ఆసక్తి గల వారు పెద్దశంకరంపేట ప్రయాణ ప్రాంగణంలో సంప్రదించాలని సూచించారు. భక్తుల కోసం ఆర్టీసీ కల్పిస్తున్న ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

చాకరిమెట్ల దేవస్థానంలో బివిఆర్ఐటీ విద్యా సంస్థల అధినేత పూజలు

శివ్వంపేట, మార్చి 29 ప్రభాతవార్త: మండలపరిధిలోని చిన్నగొట్టిముక్కుల గ్రామ పంచాయతీపరిధిలోగల చాకరిమెట్లలోని శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో బీవీఆర్ఐటీ విద్యా సంస్థల అధినేత విష్ణురాజు బుధవారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అంతుకుముందు దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం విష్ణురాజుకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రక్కనే నూతనంగా నెలకొల్పిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్నివిష్ణురాజు సందర్శించారు. కాగా ఇక్కడ విష్ణురాజు సత్రాలను సొంత డబ్బులతో నిర్మించిన విషయం తెలిసిందే.

పేదలకు వరం సిఎం సహాయనిధి

-రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

కొల్చారం, మార్చి 29 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిదని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండల పరిధిలోని వరిగుంతం గ్రామానికి చెందిన చిన్నారి స్వప్న కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ ముత్యంగారి మేఘమాలసంతోష్‌కుమార్ సునీతాలక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 45 వేల చెక్కును బుధవారం లబ్ధిదారుకు అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు నర్సాపూర్ నియోజకవర్గాన్ని, కొల్చారం మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.

పది పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డీఈవో

మాట్లాడుతున్న డీఈవో రాధాకిషన్

వెల్దుర్తి, మార్చి 29 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని బుధవారం జిల్లా విద్యాధికారి రాధాకిషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిసౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు టాయిలెట్స్, తాగునీరు, విద్యుత్‌లతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా చూడాలని ప్రధానోపాధ్యాయులు సాంబయ్యకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు, మండల విద్యాధికారి యాదగిరి, విద్యా కమిటీ చైర్మన్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు ముగింపు సమావేశం

కొల్చారం, మార్చి29 ప్రభాతవార్త: మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు వార్షిక సంవత్సర ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి నీలంకరం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఏప్రిల్ 3వ తేదీ నుండి జరగబోయే పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన అవసరం

చిన్నశంకరంపేట, మార్చి 29, ప్రభాతవార్త: సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఎస్ఐ లక్ష్మణ్ విద్యార్థులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినిలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. పోలీసు భద్రతా విభాగం ప్రభుత్వ పాఠశాలలో ఎంపిక చేసిన విద్యార్థులకు సైబర్ అంబాసిడర్లు ప్రచార కర్తగా ఎంపిక చేస్తుందని, వారికి సైబర్ నేరాలు జరుగుతున్న తీరు, ఆ ఉచ్చునుండి ఎలా బయటపడాలో మెలకువలను నేర్పించనున్నట్లు ఆయన వివరించారు. శిక్షణ పొందిన వారు తోటి విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జీసీడీవో (గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) జ్యోతి, ప్రిన్సిపల్ గీతా, పోలీసు సిబ్బంది రాజశేఖర్,శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

సిసి కెమెరాల పరిశీలన

చిన్నశంకరంపేట,మార్చి 29,ప్రభాతవార్త: ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని ఎస్ఐ సుభాష్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధి జంగరాయి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచి జ్యోతి మాట్లాడుతూ గ్రామస్థుల సహకారంతో రూ.లక్షా57వెల రుపాయల వ్యయంతో కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

31న బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

శివ్వంపేట, మార్చి 29 ప్రభాతవార్త: భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన దొంతి గ్రామ సమీపంలోగల జీవన్ దివ్య గార్డెన్‌లో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు వై.రమణాగౌడ్ తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, అనుంబధ కమిటీల అధ్యక్షులు, పీఏసీఎస్‌ల డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఇదిలాఉండగా మండలంలో ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని కార్యక్రమాన్ని రెండు విభాగాలుగా ఏర్పాటు చేయడం జరిగిందని, మరో భాగంలో గ్రామాల తేదీలను త్వరలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

మహిళా రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎపిజివిబి బ్యాంకు మేనేజర్ మురళీకృష్ణ

యూనిట్లను పరిశీలిస్తున్న ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ మురళీకృష్ణ

నిజాంపేట, మార్చి 29, ప్రభాతవార్త : ప్రభుత్వం అందించే మహిళా గ్రూపుల రుణాలను సద్వినియోగం చేసుకోవాలని నిజాంపేట ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ మురళీకృష్ణ అన్నారు. ఈ మేరకు బుధవారం రోజున మండల పరిధిలోని నస్కల్, నందగోకుల్, నగరం గ్రామాల్లో ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీం ద్వారా మంజూరి చేసి, గ్రౌండింగ్ అయిన యూనిట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఆర్‌డిఏ-సెర్ప్ ద్వారా ఏపీజీవీబీ నిజాంపేట బ్రాంచన ద్వారా 5 మంజూరి చేయడం జరిగిందని, అందులో మూడు గ్రౌండ్ అయ్యాయని, మిగతా రెండు గ్రౌండ్ కావాల్సినవి ఉన్నాయన్నారు. ఇంకా ఒక గ్రౌండ్ మంజూరి చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటస్వామి, సీసీ స్వరూప లబ్దిదారులు పాల్గొన్నారు.

స్వచ్ఛోత్సవ్ మాషల్ మార్చ్ 2023 ర్యాలీని ప్రారంభం

ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

మెదక్ అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త: మెదక్ పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా స్వచ్ఛోత్సవ్ మాషల్ మార్చ్ 2023 ర్యాలీని మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యలీని మున్సిపల్ కార్యాలయం నుండి బస్ డిపో వరకు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మాట్లాడుతూ మెదక్ పట్టణాన్ని చెత్త రహిత ప్రాంతంగా తర్చిదిద్దాలని, ప్లాస్టిక్‌ను పూర్తి నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నరు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్లాస్టిక్ కవర్లకు బదులు జౌళి సంచులను వాడాలని, అదేవిధంగా మెప్మా ఆర్‌పీలు ప్రజలతో మమేకమై ఇంట్లో వెలువడే తడి చెత్త నుండి ప్రతి ఒక్కరూ కంపోస్టింగ్ ఎరువు తయారు చేసే విధంగా ప్రతి ఇంటి వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ క్యాక్రమంలో కౌన్సిలర్లు భీమరి కిషోర్, సమీయోదీనదన్, లక్ష్మీనారాయణగౌడ్, కోఆప్షన్ షభ్యులు ఒమర్, మున్సిపల్ కమీషనర్ జానకిరాంసాగర్, డిప్యూటీ ఇంజనీర్ మహేష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మహేష్, సునిత, మెప్మా టీఎంసీ, ఆర్పీలు, సెల్ప్ హెల్ప్ గ్రూప్ మహిళలు, శానిటేషన్ సిబ్బంది, పుర ప్రజలు పాల్గొన్నారు.

శ్రీరామ నవమికి ముస్తాబైన ఆలయాలు

కొల్చారం, మార్చి29 ప్రభాతవార్త: నేడు(గురువారం) శ్రీరామ నవమిని పురస్కరించుకొని కొల్చారంలోని శివాలయం, రాంపూర్, కిష్టాపూర్‌లలోని రామాలయాలు, రంగంపేటలోని రంగనాయస్వామి ఆలయం, ఎనగండ్ల, పైతర, తుక్కాపూర్, అంసాన్‌పల్లి, కొంగోడ్, జలాల్‌పూర్, పోతిరెడ్డిపల్లి, వరిగుంతం, దేవుని వెంకటాపూర్, కోనాపూర్, తుక్కాపూర్ గ్రామాల్లోని ఆలయాలను శ్రీసీతారామచంద్రుల కళ్యాణానికి ముస్తాబయ్యాయి. ఆలయాలను చలువ పందిళ్లు, విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. నేడు వేద పండితుల మంత్రోచ్చరణలమధ్య శ్రీసీతారామచంద్రుల కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.

ముస్తాబైన రామాలయం

వైభవంగా ధ్వజారోహణం

శాస్త్రోక్తంగా అగ్ని ప్రతిష్ట
గరుడ ముద్ద స్వీకరణకు పోటాపోటీ
-భారీగా హాజరైన భక్తులు

మెదక్ అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త: శ్రీరామ నవమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో నిర్వహిస్తున్న 45వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ధ్వజారోహనం కార్యక్రమాన్ని కనుల పండుగగా నిర్వహించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవిఘ్నాలు చోటు చేసుకోంకుండా, ఆలయాన్ని రక్షణగా ధ్వజ స్తంభం వద్ద ప్రత్యేక పూజలుచేశారు. ఆలయ ప్రధాన అర్చకులు భాష్యం మధుసూదన్ చార్యుల ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి సుప్రభాతం భగవదారాధన, సేవాకాలం, బాలభోగం, నివేదన, మంగళ శాసనం, తీర్థప్రసాద వినియోగం జరిగింది. అనంతరం అవిఘ్నాలు కలగకుండా సేనాధిపతి విఘనాశకుడు అయిన విశ్వక్ సేన్ రచన చేశారు. కర్మణ పుణ్యావా వచన, కుంభ వాహన, మండల ఆరాధన, తోరణ ఆరాధన నిర్వహించారు. అనంతరం దీక్షకు అగ్ని మథనం గావించి అగ్ని ప్రతిష్టాపన జరిగిపించి హోమం చేశారు.

ప్రత్యేక ఆహ్వానం...

ముందుగా ప్రధాన ఆలయం నుండి వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల మధ్య సమస్త రాజ లాంఛనలతో చిరు కళ్యాన ఉత్సవ మూర్తులైన శ్రీశ్రీసీతారామ లక్ష్మణ స్వామి వారిని ప్రధాన ఆలయం చుట్టూ ప్రదక్షణ చేయించి ధ్వజ స్తంభం వద్దకు తొడ్కొని వచ్చారు. యాగశాల నుండి గడపటాన్ని ఆలయం చుట్టూ ముమ్మార్లు ప్రదిక్షన జరిపించి, అర్చక పరిచారక వేద పండితులు తీసుకొని రాగా బ్రహ్మోత్సవ రక్షణ నిమిత్తం గరుడ లార్డ్‌ను ఆహ్వానించి ఆరాధన చేశారు. గరుడ మహా సకల్పం, మంగళాష్టకాలు అర్చకులు పటించగా మంగళ వాయిద్యం ఘోష నడుమ గరుడ పటాన్ని పైకి ఎగురవేశారు. అనంతరం బలి హరణం కార్యక్రమాన్ని నిర్వహించారు. సంతానం లేని వారికి అందజేశారు. ఈ ముద్ద తీసుకున్న వారికి సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. దీంతో ప్రసాదం స్వీకరించేందుకు మహిళలు ఆసక్తి చూపారు. సాయంత్రం దేవత్యోహ్యానము, మూల మంత్ర ఆహ్వానం, భేరి పూజ ఆరగింపు, తీర ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవ మూర్తులతో పాటు ఎనిమిది దిక్కుల బలిహరణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండ నరేందర్, సభ్యులు పురుషోత్తం, నగరం మల్లేశం, నంది శ్రీను, బద్రినాథ్, దేవేందర్‌రెడ్డి, సకిలం శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీష్‌రావుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత

బెజ్జంకి, మార్చి 29, ప్రభాతవార్త : వచ్చే నెలలో మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ బండారి రాములుగౌడ్ ఆధ్వర్యంలో ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావును జిల్లా కేంద్రంలోని క్యాంపు క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్‌రావు, మల్లేశం, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర పోస్టర్ ఆవిష్కరణ

ఈనెల 28 నుంచి ఏప్రిల్ 12వరకు జరిగే శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర వాల్‌పోస్టర్‌ను బుధవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండారి రాములుగౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, మల్లేశం, రమేష్, నరేష్, అర్జున్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

మిరుదొడ్డి, మార్చి 29, ప్రభాతవార్త : అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూంపల్లి గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 3 నుంచి జరగనున్న పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు సాధించి పెట్టాలని డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య అన్నారు. మంచి ఫలితాలు సాధించే విద్యార్థులకు బహుమతులు అందిస్తామన్నారు. విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, హాల్‌టికెట్ కవర్లు సొంత ఖర్చులతో అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ నర్సింలు, ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య : డిఇవో

మాట్లాడుతున్న డిఇవో శ్రీనివాస్‌రెడ్డి

మిరుదొడ్డి, మార్చి 29, ప్రభాతవార్త : మండల పరిధిలోని రుద్రారం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అద్యంతంగా అందరినీ అకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు పట్టుదలతో చదవి ఉన్నతస్థానాలకు చేరుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక, నాణ్యమైనవిద్య అందించడం జరుగుతుందన్నార

స్వచ్ఛత మాషాల్‌మార్చ్ ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆకుల రజితవెంకన్న

అంతర్జాతీయ జీరో వేస్ట్‌డే స్వచ్ఛ మాషాల్ మార్చ్‌లో ప్రతిజ్ఞ

హుస్నాబాద్, మార్చి 29, ప్రభాతవార్త : స్వర్ణోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న నేతృత్వంలో స్వచ్ఛత జీరో మషాల్‌మార్చ్ బహిరంగ ప్రదర్శనలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేశారు. ఈ సందర్భంగా 2,14,15,20వార్డులలో మహిళలతో ప్రదర్శనలతో పట్టణంలోని బురుజు ప్రాంతానికి చేరుకుని తడి పొడి చెత్తల నిర్వహణ తీరుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చెత్తను రహదారులపై పడేయరాదని సూచించారు. ఇంటిలోని తడిపొడి చెత్తను మున్సిపల్ వాహనానికి అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దీంతో పాటు ప్లాస్టిక్, సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించకుండా చూసుకుంటూ పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రజితవెంకన్న పిలుపునిచ్చారు.

కుట్టుశిక్షణ పొందిన మహిళలకు ధృవీకరణ పత్రాల అందచేత..

పట్టణంలోని దేశ్‌పాండే ఫౌండేషన్ కాకతీయ సౌండ్‌బాక్స్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత కుట్టుశిక్షణను పూర్తిచేసుకున్న మహిళలకు మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ధృవీకరణ పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు మునేష్‌భాస్కర్, శిక్షకులు స్వప్న, మమతాసుష్మ, రజిత, శ్రీదేవి, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొనగా మున్సిపల్ పాలకవర్గం పాల్గొంది.

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హుస్నాబాద్‌లో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల దృశ్యం

హుస్నాబాద్ టౌన్, మార్చి 29,ప్రభాతవార్త : పట్టణంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హుస్నాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ బత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హుస్నాబాద్ పట్టణంలో పార్టీ జెండావిష్కరణ అనంతరం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో జరుగుతున్న ఆవిర్భావ సమావేశానికి ఇక్కడి నుండి పార్టీశ్రేణులు తరలివెళ్ళాయి. ఇందులో టిడిపి నాయకులు మామిడి తిరుపతి, బత్తుల శంకర్, బొల్లి హన్మంతు, పోరుపాక రాజు, మహ్మద్ సమద్, కుమార్, మహ్మద్ షారుఖ్, శంకర్, హసన్ తదితరులున్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుచేసే వరకు ఊరుకోం

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రెడ్డి జాగృతి నేతలు

గజ్వేల్, మార్చి 29 (ప్రభాతవార్త): సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు రూ.5 వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసే వరకు రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని రాష్ట్ర జెఎసి చైర్మన్ అప్పమ్మగారి రాంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్‌లో నిర్వహించిన రెడ్డి జెఎసి ఆత్మీయ సమ్మేళనంలో ఈనెల 11వ తేదీన సిద్దిపేటలో నిర్వహించనున్న రెడ్డి జాగృతి బహిరంగ సభ వాల్‌పోస్టర్లను రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టంగారి మాధవరెడ్డి, గజ్వేల్ రెడ్డి జాగృతి చైర్మన్ వేలూరి కృష్ణారెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం రాంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద రెడ్డిల సంక్షేమాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా రెడ్డిలను చైతన్యం చేయడంతో పాటు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ముందుండాలన్నదే రెడ్డి జాగృతి లక్ష్యమని తెలిపారు. సిద్దిపేటలో నిర్వహించే బహిరంగ సభకు రెడ్డిలు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి సహ వ్యవస్థాపకుడు కొట్ట మధుసూదన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దేవుడి నర్సింహారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు బత్తుల మమతారెడ్డి, రాధికారెడ్డి, పుష్పలతారెడ్డి, నితీష్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, రమణారెడ్డి, చిటుకుల నర్సింహారెడ్డి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయి నుంచి బిజెపిని బలోపేతం చేద్దాం

మాట్లాడుతున్న పార్టీ నాయకులు

కొహెడ, మార్చి 29, ప్రభాతవార్త : మండల బిజెపి శక్తికేంద్రాల ఇన్‌చార్జిలు, పోలింగ్‌బూత్ స్వశక్తికరణ విస్తారక్‌లతో బుధవారం మండల పార్టీ అధ్యక్షులు ఖమ్మంపల్లి వెంకటేశం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో పార్టీ నాయకులు గుజ్జ సత్యనారాయణరావు, చాడ శ్రీనివాస్ రెడ్డి, బొమ్మ శ్రీరాంచక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, గుర్రాల లక్ష్మారెడ్డి, బొమ్మగాని సతీష్‌లు పాల్గొని మాట్లాడారు. పోలింగ్ బూత్ స్వశక్తికరణపై శక్తికేంద్రం స్వశక్తికరణ విస్తారక్‌లకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఏప్రిల్ 5 వరకు మండలంలోని 50 పోలింగ్ బూత్‌లలోని బూత్ కమిటీ కార్యవర్గాలతో సమావేశాలు ఏర్పాటు చేసి జాతీయ, రాష్ట్ర పార్టీ ఇచ్చిన గైడెలెన్స్ ప్రకారం శక్తికేంద్రం ఇంచార్జిలు, స్వస్తికరణ విస్తారక్‌లు పూర్తి చేసి మండల అధ్యక్షునికి అందజేయాలన్నారు. రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకరావడానికి బూత్‌స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సురేందర్, రజినీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, తిరుపతి, నర్సయ్యగౌడ్, రమేష్, సత్యనారాయణరెడ్డి, సతీష్, కరుణాకర్‌గౌడ్, హరిదాస్, వెంకటేష్, గిరిధర్, రమేష్, యాదయ్య, వెంకటేశ్వర్లు, రవీందర్, ప్రభాకర్‌రెడ్డి, శివసాయిగౌడ్, రాములు, సాగర్ పాల్గొన్నారు.

పద్మనాభునిపల్లిలో 'కంటివెలుగు' ప్రారంభం

దుబ్బాక, మార్చి 29, ప్రభాతవార్త : దూరదృష్టి లోప నివరణే లక్ష్యంగా తెలంగాణ సర్కార్‌కృషి చేస్తుందని సర్పంచ్ కండ్లకొయ్య పర్షారాములు, జడ్పిటిసి కడతాల రవింధర్ రెడ్డి, ఎంపిటిసి రావమరం మాధవిచంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక మండల పరిధిలో పద్మనాభూనిపల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని గ్రామంలో ప్రతి ఒక్కరు వినియోగించుకుని అరోగ్యకరమైన చూపు పొందాలన్నారు. అనంతరం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ పక్షం కార్యక్రమంలో భాగంగా పోషకాహార పదార్థలపై స్త్రీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి స్వామి, సునిత, కంటి వెలుగు మెడికల్ అధికారి శ్రీజా, వైద్య సిబ్బంది యూసుఫ్, అరుందతి, అంగన్‌వాడి సూపర్‌వైజర్ రాజేశ్వరి, టిచర్ లావణ్య, సిఎ గౌతమి, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

చదువుకునే బాధ్యత మీది..సౌకర్యాలు కల్పించే బాధ్యత నాది

మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట రూరల్, మార్చి 29, ప్రభాతవార్త : చదువుకునే బాధ్యత మీది..సౌకర్యాలు కల్పించే బాధ్యత నాది అని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన పీజీ కళాశాల బాయ్స్, గర్ల్స్ హాస్టల్స్ భవనాలను ఎంపి ప్రభాకర్‌రెడ్డి, యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ రవీందర్ యాదవ్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో దూరం నుంచి నమ్మకంతో తల్లిదండ్రులు పంపిస్తారని వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పట్టుదలతో చదువు కోవాలన్నారు. సంప్రదాయ కోర్సులు కాకుండా ఉపాధి అవకాశాలు లభించేవి అయితే బాగుటుం దని ఎంఎ ఇంగ్లీష్, జర్నలిజం, కెమిస్ట్రీ, ఎకనామిక్స్ కోర్సులు తెచ్చామన్నారు. ఉస్మానియా యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ దండబోయిన రవీందర్‌యాదవ్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు సాయిరాం, కౌన్సిలర్ శ్రీదేవి బుచ్చిరెడ్డి, పీజీ కళాశాల ప్రిన్సిపల్ రవినాథ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్, వైస్‌ప్రిన్సిపల్ హుస్సేన్, పీజీ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పీజీ కళాశాల బాయ్స్, గర్ల్స్ హాస్టల్‌ను భవనాలను ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు

పట్టా పత్రాల పంపిణీ

జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో 121 మంది లబ్ధిదారులకు, కొండపాక మండలంలోని విశ్వనాథపల్లి, వెలికట్ట, అంకిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన 40 మంది లబ్ధిదారులకు 58,59 జీవో కింద ధృవీకరణ పట్టా పత్రాలు మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు

సిద్దిపేట పాత బస్టాండు వద్ద నిరసన దీక్ష చేపట్టిన కాంగ్రెస్ శ్రేణులు

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం సరికాదు

సిద్దిపేట రూరల్, మార్చి 29, ప్రభాతవార్త : రాహుల్‌గాంధీకి మద్దతుగా డీసీసీ ఓబీసీ సెల్, ఎస్సీ సెల్ అధ్వర్యంలో బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు సమీపంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన దీక్ష చేపట్టారు. నిరసన దీక్ష చేపట్టిన డీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, డీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మల యాదగిరి, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లతో పాటు పార్టీ శ్రేణులను పోలీసులు అరెస్టుచేసి పోలీసుస్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్‌గాంధీపై వేటు వేయడం సరికాదన్నారు. అదానీ, ప్రధాని ఒక్కటే అన్న చందంగా నరేంద్రమోడీ వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు. రాహుల్‌గాంధీకి యావత్ భారత దేశం అండగా ఉంటుందన్నారు. ప్రధాని మోడీ గద్దె దిగే రోజులు దగ్గరపడ్డాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంప మహేందర్‌రావు, కలీం, సతీష్, చిరంజీవి, సీతాబాలు,

బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

ములుగు, మార్చి 29 (ప్రభాతవార్త): దేశంలో ఎక్కడా లేనివిధంగా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఏఎంసి చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిలు పేర్కొన్నారు. ములుగు మండల పరిధిలోని తునికిబొల్లారం గ్రామంలో బుధవారం సర్పంచ్ పావని జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏఎంసి చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిలు పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు జుబేర్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అర్జున్‌గౌడ్, బిఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి కుక్కల బాబుగౌడ్‌తో కలిసి వైకుంఠ ధామం నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సిఎం కెసిఆర్ గ్రామీణ పల్లె ప్రాంతాలలో పుట్టి పెరిగిన వాడు కాబట్టి గ్రామాల్లో ఉండే ప్రతి సమస్య తెలిసి ఉండడంతో ఈరోజు గ్రామాలు అభివృద్ధి పథంలో పరుగులు పెడుతున్నాయని అన్నారు. దేశంలో ఉన్న రాష్ట్రాలలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి మన రాష్ట్రంలో సిఎం కెసిఆర్ చేస్తున్నారని, ఇది రాష్ట్ర ప్రజల అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, మహేష్‌యాదవ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

పందిల్లలో పంట నష్టాలను పరిశీలించిన ఎంపిపి

హుస్నాబాద్ రూరల్, మార్చి 29,ప్రభాతవార్త : హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో మంగళవారం సాయంత్రం కురిసన ఈదురుగాలులు అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను బుధవారం హుస్నాబాద్ మండల పరిషత్ అధ్యక్షురాలు లకావత్ మానససుభాష్, తహసీల్దార్ గియాస్‌ఉన్నీసాబేగం, వ్యవసాయ అధికారులు, సర్పంచ్ తోడేటి రమేష్‌తో కలిసి పందిల్ల గ్రామంలోని దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతాంగం మనోదైర్యంతో ఉండాలని భరోసా కల్పిస్తూ పంంటనష్టం నివేదికలు సిద్దం చేసి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు వివరించారు.

ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను తీసుకోవాలి : కౌన్సిలర్

సిద్దిపేట రూరల్, మార్చి 29, ప్రభాతవార్త : ప్రతి రోజు ఆహారపు అలవాట్లతో పాటు చిరుధాన్యాలను తీసుకుంటే అరోగ్యంగా ఉంటారని 42వ వార్డు కౌన్సిలర్ కాటం శోభ రఘురామ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 42వ వార్డు మోహినిపుర అంగన్‌వాడీ కేంద్రం 4వ సెంటర్‌లో పోషణ పక్షం వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు వార్డు ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ చిరుధాన్యాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. చిరు ధాన్యాలు తీసుకోవడంతో ప్రతి ఒక్కరూ అరోగ్యంగా ఉంటారని తెలిపారు. చిరు ధాన్యాల వినియోగంపై వార్డు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పుష్ప, కళ్యాణీ, ఎఎన్‌ఎం లక్ష్మీ, తల్లులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

పట్టా సర్టిఫికెట్లను అందిస్తున్న మంత్రి హరీష్‌రావు

ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ పట్టా సర్టిఫికెట్ల అందజేత

కొండపాక, మార్చి 29, ప్రభాతవార్త : 59 జిఒ ప్రకారం దరఖాస్తు చేసుకున్న 40 మందికి ఇళ్ల స్థలాలకు సంబంధించిన క్రమబద్ధీకరణ పట్టా సర్టిఫికెట్లను ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు లబ్ధిదారులకు అందించారు. బుధవారం సిద్దిపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పిడిశెట్టి శ్రీనివాస్, వాసరి లింగరావు, భారత జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అనంతుల ప్రశాంత్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయిబాబా, ఎంపిటిసిలు మంచాల అనసుయ కనక రాములు, పత్తి అంజనేయులు, కొడెల మల్లేశం, నాయకులు ఐలయ్య పాల్గొన్నారు.

డ్రోన్‌లతో పిచికారి రైతులకు ఎంతో ఉపయోగం

కొండపాక, మార్చి 29, ప్రభాతవార్త : వ్యవసాయంలో రైతులు నూతన సాంకేతిక పద్దతులను అందిపుచ్చుకొవాలని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం రవీంద్రనగర్‌లో భారతీయ వరి పరిశోధన స్థానం హైదరాబాద్ ఆధ్వర్యంలో డ్రోన్‌లతో పిచుకారి ఉపయోగంపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై ఆయన మాట్లాడుతూ డ్రోన్‌లతో క్రీమి సంహారక మందులను పిచుకారి చేయడంవల్ల రైతులకు సమయం, డబ్బులు ఆదా అవుతాయని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ విస్తిర్ణంలో మందులను పిచుకారి చేసి అధిక దిగుబడులను పొందవచ్చునన్నారు. ఎకరా విస్తిర్ణంను 5 నిమిషాల్లో పిచుకారి చేయవచునని వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయధికారి శివప్రసాద్, ఎడిఎ బాబు నాయక్, ఎఒ ప్రియదర్శిని, ఆత్మ కమిటీ డైరెక్టర్ సున్నం భాస్కర్, సర్పంచులు వాసరి లింగరావు, అమ్ముల రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొడెల మల్లేశం, ఎఈఒ రమ్మశ్రీ, నాయకులు భూపాలు, దేవేందర్, మంద ఐలయ్య, రాములు, చంద్రయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గులాబీమయం 'గుమ్మడిదల'

గుమ్మడిదల, మార్చి 29, ప్రభాతవార్త: సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధి పనులను గడపగడపకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కోరారు. బుధవారం గుమ్మడిదలలోని చంద్రారెడ్డి గార్డెన్స్‌లో బీఆర్ఎస్ పార్టీ మండలస్థాయి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. పార్టీ శ్రేణులతో గుమ్మడిదల గులాబీమయంగా మారింది. ఔటర్‌రింగ్‌రోడ్డు టోల్‌గేట్ నుండి సభా స్థలి వరకు భారీ బైక్ ర్యాలీతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి పార్టీశ్రేణులు ఘనస్వాగతంపలికారు. సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన గుమ్మడిదలలో శాశ్వత ప్రాతిపాదికన ప్రభుత్వ కార్యాలయాలు నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే ఎనిమిది నెలలు ప్రతి కార్యకర్త, నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టకష్టాల్లో పాలుపంచుకోవాలని కోరారు. ఎంపిపి సద్ది ప్రవీణ, జడ్పీటిసి కుమార్‌గౌడ్, మండల వైస్ ఎంపిపి నక్క మంజుల వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష్యంతో శ్రమించండి..ఉత్తమ ఫలితాలు సాధించండి

హుస్నాబాద్ రూరల్, మార్చి 29,ప్రభాతవార్త : అనుకున్న లక్ష్యంతో విద్యాభ్యాసాన్ని సాగిస్తూ ఉత్తమంగా ఎదుగుతూ తమ కన్నవారి కలలను సాకారం చేసుకుని మంచిపేరు ప్రతిష్టలను తెచ్చుకోవాలని హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు ఘణంగా వీడ్కోలు పలికారు. పదవతరగతి పరీక్షలు ప్రారంభం కానున్న క్రమంలో సమయం వృధా చేసుకోకుండా పాఠశాలలో బోధించిన పాఠ్యాంశాలను సక్రమంగా మననం చేసుకోవాలని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఉద్బోధించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కొత్తపల్లి మహేందర్, కె ప్రభాకరరావు, ఇ తిరుతి, జి నరేందర్, జి మల్లేశం, ఐ స్వాతి, కె రవిందర్, రాజమౌళి, తిరుపతిరెడ్డిలు పాల్గొన్నారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

చిన్నశంకరంపేట, మార్చి 29,ప్రభాతవార్త: నేడు(గురువారం) మండలంలో ఎమ్మెల్యే పర్యటించనున్నట్లు భారాస పార్టీ మండల అధ్యక్షుడు రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కామారం గ్రామంలో నిర్మించిన మహిళా భవనం, సీసీ కెమెరాల ప్రారంభం, ముదిరాజ్ సంఘం భవనం, ముత్యంరెడ్డి కమ్యూనిటి హాల్‌కు భూమి పూజ, సూరారం, టీ మాందాపూర్, ధర్పల్లి, మడూర్ గ్రామాలలో సిసి రహదారి నిర్మాణాలకు నిధుల మంజూరు పత్రాలను అందించనున్నట్లు ఆయన తెలిపారు.

కుందనవానిపల్లిలో ప్రమాద బీమా చెక్కు అందజేత

అక్కన్నపేట, మార్చి 29,ప్రభాతవార్త : మండల పరిధిలోని కుందనవానిపల్లి గ్రామానికి చెందిన మాలోతు దేవేందర్ మృతిచెందగా భార్య మాలోతు కవితకు హుస్నాబాద్ పట్టణానికి చెందిన గాయత్రి బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ సర్పంచ్ అన్నాడి దినేష్‌రెడ్డితో కలిసి లక్షరూపాయల చెక్కును అందచేసారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామస్థులు ఎవరైనా ప్రమాదవశాత్తు ఎదైనా జరిగిన పక్షంలో కేవలం బ్యాంక్‌లో తీసిన ఖాతాలో రూ. 600 జమచేసిన సందర్భంలో లక్ష రూపాయల ప్రమాదబీమాను పొందే అవకాశ ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మాలోతు నర్సింహులు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బత్తని సంపత్, ఫీల్డ్‌అసిస్టెంట్ కుందెన రాధిక, పాలకేంద్రం అధ్యక్షులు టి అంజనేయులు, బత్తుల భాస్కర్, బ్యాంక్ సిబ్బంది జీవన్, కిషన్, అజయ్ గ్రామస్థులు పాల్గొన్నారు.

మహిళా రక్షణపై విద్యార్థులకు అవగాహన

హుస్నాబాద్, మార్చి 29, ప్రభాతవార్త : మహిళా రక్షణతో పాటు విద్యార్థి దశలో ఎదుర్కొంటున్న అమ్మాయిలకు నీడలా ఉంటూ మానసిక ధైరయంతో పాటు సైబర్ నేరాల విషయంలో నియంత్రణ సాధించాలా తీర్చిదిద్దేలా తెలంగాణ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని హుస్నాబాద్ ఏస్ఐ మల్లేశం బుధవారం హుస్నాబాద్ బాలికల పాఠశాలలో అవగాహన సమావేశం ఏర్పాటు చేసి చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై వివరంగా విపులీకరించి విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌శాఖ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు సింగసారం వెంకటయ్య, కానిస్టేబుల్ రజిత, దుద్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

సిద్దిపేట రూరల్, మార్చి 29, ప్రభాతవార్త : పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి తల్లితం డ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్‌చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు అనా న్నరు. జిల్లా కేంద్రంలోని హైస్కూల్, పారువల్లి హై స్కూల్, చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ మోడల్ స్కూల్, హైస్కూల్, సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గురుకుల పాఠశాలలో పదో తరగతి పరీక్ష రాయబోతున్న 246 మందిపైగా విద్యార్థులకు బుధవారం అయా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పరీక్షప్యాడ్స్, జామెంట్రీబాక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న తనం నుంచే క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. పేద విద్యార్థులను ఆదుకోవడానికి కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ ఎప్పుడు ముందుంటుందన్నారు. భవిష్యత్‌లో పేద విద్యార్థులను అదుకోవడానికి మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొండ రాజ్‌కుమార్, ఎజాస్‌పటేల్, సురేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రమేష్, కెఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు వెంకట్, మహ్మద్ యూసుఫ్, గిరి, మహేందర్, చిరు తదితరులు పాల్గొన్నారు.

పోషక విలువలు ఉన్న ఆహారంతో ఆరోగ్యం

వర్గల్, మార్చి 29 (ప్రభాతవార్త): కిషోర బాలికలు, గర్భవతులు పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాచారం సెక్టార్ సునీత అన్నారు. బుధవారం మండల పరిధిలోని సీతారాంపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా గర్భిణీ మహిళలకు, కిషోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనత, బలహీనత వల్ల బాధపడేవారు ఔషధ గుణాలతో కూడిన సాములు, అరికెలు, కొర్రలు, ఊదలు, ఎండు కొర్రలతో పాటు సమ్మిళితమైన తిండి గింజలు ఆహారంగా తీసుకోవాలన్నారు. వీటిని తీసుకోవడం వల్ల థైరాయిడ్, షుగర్, అల్సర్, ఊబకాయ, కిడ్నీ సంబంధించిన వ్యాధులు రావని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను, కార్యదర్శి వినయ్, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు శైలజ, ఏడబ్ల్యూటి రాధ, హరిత, నాగమణి, జ్యోతి పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత

జగదేవ్‌పూర్, మార్చి 29 (ప్రభాతవార్త): సమాజ సేవే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్ సేవలు అభినందనీయమని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ అన్నారు. మండలపరిధిలోని మునిగ

బిటి రోడ్డు రెన్యూవల్‌కు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

బిటి రోడ్డు మరమ్మతులకు శ్రీకారం

కంగ్టి, మార్చి 29, ప్రభాతవార్త: మండలంలోని చౌకాన్‌పల్లి చౌరస్తా నుంచి కామారెడ్డి జిల్లా సరిహద్దు వరకు బిటి రోడ్డు రెన్యూవల్‌కు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించి బుధవారం పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ 1 కోటి 83 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న రోడ్డు పనులను నాణ్యతగా త్వరిత గతిన పూర్తయ్యేలా చూడాలని బాధ్యులకు ఆదేశించారు. ఎంపిపి అధ్యక్షులు సంగీత వెంకట్‌రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు స్టి రమేష్, మాజీ సర్పంచ్ విఠల్ జాదవ్, బిఆర్ ఎస్‌నాయకులు రాజు పాటిల్, కృష్ణ ముదిరాజ్, సతీస్ గులే, మల్లేష్, కాశప్ప, మనోజ్‌పాటిల్, బిఆర్ఎస్‌వి నాయకులు పవన్ పాటిల్ పాల్గొన్నారు.

ముక్తాపూర్ చౌరస్తాలో చలి వేంద్రం ప్రారంభం

నాగల్‌గిద్ద, మార్చి 29, ప్రభాతవార్త: మండలంలోని ముక్తాపూర్ గ్రామ చౌరస్తాలో బుధవారం చలి వేంద్రాన్ని తహసీల్దార్ కిషన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కిషన్ మాట్లాడుతూ ఎండలో తిరిగాడే బాటసారులకు చలి వేంద్రాల ఏర్పాటుతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. చలి వేంద్రంలోని చల్లని నీటిని సేవించేలా సౌకర్యాలు కల్పించిన చలి వేంద్రం నిర్వాహకులు కానిస్టేబుల్ తుకారంను తహసీల్దార్ ప్రత్యేకంగా అభినందించారు. సమాజానికి సేవలందించేలా ప్రతి ఒక్కరు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మహిళలకు బహుమతులను పంపిణీ చేస్తున్న సుధా శ్రీనివాస్‌గౌడ్

పటాన్‌చెరు, మార్చి29 ప్రభాతవార్త: పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో సర్పంచి గడ్డం బాలమణి శ్రీశైలం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినో త్సవ వేడుకల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు బహుమతులు పంపిణీ చేశారు. ఎంపీటీసీలు గడ్డం శ్రీశైలం, అంజిరెడ్డి, ఉపసర్పంచి శోభకృష్ణ, వార్డు సభ్యులు భారతి, వనిత, సోని, లావణ్య, వానమ్మ, నారాయణ, రాహుల్, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలకు హాజరైన 123 మంది అభ్యర్థులు

మనూర్, మార్చి 29, ప్రభాతవార్త: మండల కేంద్రమైన మనూర్‌లోని మండల పరిషత్ కార్యాలయలో బుధవారం మైనార్టీ కార్పోరేషన్ రుణాల కోసం ధరఖాస్తులు చేస్తున్న అభ్యర్థులకు ఏపిబీబీ బ్యాంక్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు 123 మంది అభ్యర్థులు హాజరయినట్లు ఎంపిడిఓ షాజలోద్దిన్ పేర్కొన్నారు. రుణాల కోసం 210 మంది అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోగా బుధవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 123మంది హాజరయినట్లు ఎంపిడిఓ వివరించారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు : కలెక్టర్

సంగారెడ్డి, మార్చి 29, ప్రభాతవార్త: ఈనెల 30న శ్రీరామ నవమిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు భక్తీ శ్రద్ధలతో శ్రీరామ నవమి వేడుకలు జరుపుకోవాలన్నారు. సీతారాముల కళ్యాణం కమనీయ ఘట్టమని, రాముడి జీవితం తరతరాలకు ఆదర్శవంతమన్నారు. సీతా రాముల అనుగ్రహంతో అందరూ బాగుండాలని, అందరికీ శుభాలు కలగాలని కలెక్టర్ కోరారు.

రాములును సన్మానించిన మంత్రి హరీష్‌రావు

రాములును సన్మానిస్తున్న మంత్రి హరీష్‌రావు

జహీరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త: జిల్లాలోని సదాశివపేట పట్టణ శివారులోని ఎంఆర్ఎఫ్ కర్మాగార కార్మిక సంఘం యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికల్లో విజయదుందుబి మోగించిన జహీరాబాద్ ప్రాంతానికి చెందిన హుగ్గెల్లి రాములు యాదవ్‌ను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఎంఆర్ఎఫ్ ఎన్నికల్లో రాములు విజయం సాధించిన విషయం పాఠకులకు విధితమే. బుధవారం రాములు తన అనుచరులతో హైద్రాబాద్‌లోని ఆర్థిక మంత్రి హరీష్‌రావు నివాస గృహానికి చేరుకోగా మంత్రి హరీష్‌రావు రాములును శాలువాతో సత్కరించి నోటిని తీపి చేసి ప్రత్యేకంగా అభినందించారు. కర్మాగారంలోని కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటూ కార్మికుల అభిమానం అందుకోవాలని సూచించారు. బిఆర్ఎస్ నాయకులు నామ రవికిరణ్, మహ్మద్ తంజీం, గోవర్ధన్‌రెడ్డి, కార్మిక సంఘం నాయకులు ఖలీద్, ప్రకాష్, కృష్ణ పాల్గొన్నారు.

సెయింట్ ఆండ్రూస్ స్కూల్ ఫ్యామిలీ క్రికెట్ టోర్నమెంట్

సెయింట్ ఆండ్రూస్ స్కూల్ కిసరలో నిర్వహించిన ఫ్యామిలీక్రికెట్ టోర్నమెంట్ ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది. ఎస్ఎఎస్ కీసర తల్లిదండ్రులకు ఇది మొదటి టోర్నమెంట్. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎసీపీరెడ్డి హాజరయ్యారు. సెయింట్ ఆండ్రూస్ స్కూల్ కీసర మోడల్ స్కూల్ స్యూడే కమ్ రెసిడెన్షియల్ క్యాంపస్‌ను ఆవిష్కరించడంతో ప్రారంభోత్సవ వేడుక ప్రారంభమైంది.

బిఆర్ఎస్‌లో చేరిన దన్‌సింగ్

కంగ్టి, మార్చి 29, ప్రభాతవార్త: గత ఎన్నికల్లో మండలంలోని బోర్గి ఎంపిటిసి స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన ధన్‌సింగ్ బుధవారం కారెక్కారు. బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధన్‌సింగ్ తన అనుచరులతో బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సంజీవ్‌పాటిల్ పేర్కొన్నారు. బిఆర్ ఎస్‌లో చేరిన ధన్‌సింగ్‌ను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బిఆర్ఎస్ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల కో-ఆప్షన్ సభ్యులు ఆహ్మద్, చౌకాన్‌పల్లి సర్పంచ్ రఘు, నాయకులు మనోజ్, జగదీశ్ పాల్గొన్నారు.

ప్రత్యేకమైన మోటోజీపీ హక్కులను పొందుతుంది

వైకవమ్ 18వ రోజు కొత్త హక్కుల ఒప్పందాన్ని ప్రకటించింది. ఇది మోటీజీపీ ప్రత్యేకంగా జీయోసినిమాస్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. కవరేజ్ గ్రాండ్‌ప్రీమియో పోర్చుగల్‌తో ముగుస్తుంది. నెట్‌వర్క్ సమగ్ర ప్రత్యక్ష ప్రదర్శనను అందిస్తుంది. ఇందులో శుక్రవారం మరియు శనివారం ప్రాక్టీస్ సెషన్‌లు క్వాలిఫైయింగ్ మరియు శనివారం స్ప్రింట్ మరియు ఆదివారం ప్రధాన రేస్ ఉంటాయి. ఇండియా రేస్‌ప్రమోటర్లు, బ్రాడ్‌కాస్టింగ్ రైట్స్ లైసెన్స్ పొందిన ఫెయిర్‌స్ట్రీట్ స్పోర్ట్స్ సీఓఓ పుష్కర్‌నాథ్ శ్రీవాస్తవ ఈ సహకారం గురించి ఉత్సాహాన్ని పంచుకున్నారు.

పిఎంఆర్ యువసేన మైనార్టీ పట్టణ అధ్యక్షుడికి నియామక పత్రం అందచేస్తున్న దృశ్యం

పిఎంఆర్ యువసేన మైనార్టీ అధ్యక్షులుగా సికందర్

సదాశివపేట, మార్చి 29, ప్రభాతవార్త: సదాశివపేట పట్టణ పిఎంఆర్ యువసేన మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మహమ్మద్ సికందర్‌ను నియమించినట్లు పిఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు పేర్కొన్నారు. బుధవారం అధ్యక్షులుగా నియమితులైన మహమ్మదన సికందర్‌కు నియామక పత్రాన్ని అందచేశారు. పిఎంఆర్ యువసేన లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని కమిటి బాధ్యులు సూచించారు. కార్యక్రమంలో యండి ఖలీల్‌పటేల్, యండి జబ్బార్, యండి హనీత్, యండి వాహబ్‌పటేల్, యండి అజీజ్, యండి అన్వర్, యండి తన్వీర్, యండి ఖలీల్, సతీష్, యండి నవాజ్, యండి యాదుల్లా, యండి సమద్, యండి ఆసీఫ్, యండి సద్దాం హుస్సేన్, యండి జాకీర్, యండి జమ్రాన్, యండి శోహబ్, షేక్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లగూడెంలో కంటి వెలుగు శిబిరం

కంటి వెలుగు శిబిరంలో కళ్ల పరీక్షలు చేస్తున్న దృశ్యం

సదాశివపేట, మార్చి 29, ప్రభాతవార్త: మండలంలోని గొల్లగూడెం గ్రామంలో కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ మునిగే నవీన్, ఎంపిపి అధ్యక్షులు తొంట యాదమ్మ కిష్టయ్యలు నిర్వహిస్తున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరానికి గ్రామస్థులు తరలివచ్చి కండ్ల పరీక్షలు చేయించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి అధ్యక్షులు, గ్రామ సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామంలో నిర్వహిస్తున్న శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు కండ్ల సమస్యలతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకే తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు శిబిరాలను రాష్ట్రలోని ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వప్న, శ్రీశైలం, ఎంపిటిసి సభ్యులు సునీత సుధాకర్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజ నేయులు, యువ నాయకులు చింత సాయినాథ్, గ్రామ కమిటి అధ్యక్షులు సర్వే శం, నాయకుఉలు అశోక్, మల్లేశం, సత్యనారాయణ, ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా సాలమొన్

బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాలమొన్‌కు సన్మానిస్తున్న దృశ్యం

జహీరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త: జహీరాబాద్ అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా న్యాయవాది ఏపీపీ సాలమొన్ ఎన్నికయ్యారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో బుధవారం నిర్వహించిన ఎన్నికల్లో ప్రత్యర్థ సమీప అభ్యర్థి వెంకటరామిరెడ్డిపై 6 ఓట్ల తేడాతో సాలమొన్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి బి గోపాల్ ప్రకటించారు. ఎన్నికల్లో 55మందికి గాను 54 మంది ఓట్లు వేశారని సాలమొన్‌కు 30 ఓట్లు పోలవగా వెంకట్‌రామిరెడ్డికి 24ఓట్లు వచ్చాయన్నారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా మాణిక్‌పాటిల్, ప్రధాన కార్యదర్శిగా సంతోష్‌కుమార్ సాగర్, సంయుక్త కార్యదర్శిగా మహాదేవ్, కోశాధికారిగా బి గోపాల్ ముదిరాజ్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ కార్యదర్శిగా చంద్రశేఖర్‌పాటిల్, లైబ్రరీ కార్యదర్శిగా సందీప్ కుమార్, ఈసీ సభ్యులుగా విజయ్‌కుమార్, బ్రహ్మానందరెడ్డిలు ఎన్నికయినట్లు గోపాల్ ప్రకటించారు.

కుటుంబానికి లయన్స్ క్లబ్ సహకారం

మనూర్, మార్చి 29, ప్రభాతవార్త: మండలంలోని పుల్‌కుర్తి గ్రామానికి చెందిన మాధవి కుటుంబానికి లయన్స్ క్లబ్ తన ఆపన్నహస్తం అందించింది. గ్రామానికి చెందిన చేపల మాధవి భర్త చేపల రమేష్ ఇటీవల చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదావశాస్తు మరణించిన విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ మాధవి గృహానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి క్లబ్ తరపున సహకారం అందించేందుకు సిద్ధమవగా మరుగుదొడ్డి, స్నానాల గదులు కావాలని బాధితులు వినతి మేరకు స్వర్గీయ న్యాయవాది వీరారెడ్డి కుమారులు ఫణీందర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డిల సహకారంతో మరుగుదొడ్డి, స్నానాలు గదులు ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో దాతలు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి రాజ్‌కుమార్, జోన్ చైర్మన్ లయన్ యం మన్మధ కిశోర్, క్లబ్ అడ్వాయిజర్ లయన్ డి వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 1న ముంగిలో ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనానికి ముంగిలో స్థలాన్ని పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నేతలు

న్యాల్‌కల్, మార్చి 29, ప్రభాతవార్త: ఏప్రిల్ 1వ తారీఖున మండలంలోని ముంగి గ్రామ చౌరస్తాలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించేందుకు బుధవారం బిఆర్ఎస్ నాయకులు స్థలాన్ని పరిశీలించారు. ముంగి గ్రామ శివారులోని ఎస్ఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌ను, పక్కన గల ఖాళీ స్థలాన్ని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మండల పార్టీ నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ, సంగారెడ్డి జిల్లా ఇంచార్జి వెంకట్‌రామిరెడ్డి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావులు హాజరవుతున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్నూర్ రవీందర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు స్వప్న భాస్కర్, గౌసోద్దిన్, ఎల్‌చెల్‌ల నర్సింహారెడ్డి, మాతంశెట్టి రాజ్‌కుమార్, రవి ముదిరాజ్, పాండురంగారావు పాటిల్, పాండురంగారెడ్డి, యంఆర్ ప్రవీణ్‌కుమార్, బస్వరాజ్ పాటిల్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

హేవ్‌మోర్ఐస్‌క్రీమ్ పార్టనర్‌గాటైటాన్స్ టీమ్

దేశంలోని ప్రముఖ ఐస్‌క్రీమ్ బ్రాండ్ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది హేవ్‌మోర్. హేవ్‌మోర్ ఐస్ క్రీమ్ ప్రతి ఒక్కరూ ఎంతో ఇష్టంగా తింటారు. ఇక గుజరాత్‌లో అయితే హేవ్ మోర్ ఐస్‌క్రీమ్‌కు విపరీతమైన అభి మానులు ఉన్నారు. ఇంకా చెప్పాలంటే గుజరాత్‌లో ఐస్‌క్రీమ్ హేవ్‌మోర్ పర్యాయపదంగా ఉంది. దీంతో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన టు వంటి గుజరాత్ టైటాన్స్ తన అధికారిక భాగస్వామాన్ని ప్రకటించింది హేవ్‌మోర్. దక్షిణ కోరియా బహుళజాతి సమ్మేళనం యొక్క అనుబంధ సంస్థ ఈ వేవ్‌మోర్.

పోలీసుల అదుపులో హంతకుల దృశ్యం

హత్య కేసులో ముగ్గురి రిమాండ్

ఝరాసంగం, మార్చి 29, ప్రభాతవార్త: ఆస్తి తగాదాలో స్వంత పెదనాన్నను అతి దారుణంగా హత్య చేసిన నిందితులను ఝరాసంగం పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. బుధవారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జహీరాబాద్ రూరల్ సిఐ నోముల వెంకటేశ్ సిఐ రాజేందర్‌రెడ్డితో కలిసి హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సిఐ నోముల వెంకటేశ్ కథనం ప్రకారం... మండలంలోని బర్దీపూర్ గ్రామానికి చెందిన బండమీది చంద్రన్న (60)ను చంద్రన్న సోదరుడి కుమారుడు రాకేశ్ తన అనుచరులు బర్దీపూర్ గ్రామానికి చెందిన బండమీది రత్నం, కన్న అలియాస్ స్వరాజ్‌లతో కలిసి చంద్రన్నను అతిదారుణంగా ఈ నెల 28వ హత్య చేసిన విషయం పాఠకులకు విధితమే. చంద్రన్నను హతమార్చిన ముగ్గురు నిందితులను బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ పేర్కొన్నారు.

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

సంగారెడ్డి, మార్చి 29, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సంగారెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మెదక్ పార్లమెంట్ అబసర్వర్ ఇల్లేందుల రమేశ్ నాయకులతో కలిసి మహనీయులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి తెలుగుదేశం జెండాను ఆవిష్కరించారు. తదనంతరం జిల్లా పరిషత్ ఆవరణలోని ఎన్టీఆర్ విగ్రహానికి, సంగారెడ్డి ఎక్స్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇల్లేందుల రమేష్ మాట్లాడుతూ పేదల కష్టాలు చూసి పేదల కోసం స్వర్గీయ ఎన్టీఆర్ ఆనాడు పార్టీని స్థాపించారని తెలిపారు. మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆర్.శ్రీనివాస్‌గౌడ్, పార్లమెంట్ పరిశీలకులు ఏ.కె. గంగాధర్‌రావులు మాట్లాడారు. నాయకులు బందెన్నగౌడ్, ప్రకాష్, నాగేంద్ర(నాని) తదితరులు పాల్గొన్నారు.

బాచారంలో పూరిండ్ల దగ్ధం.. 5లక్షల ఆస్తి నష్టం

దగ్ధమైన పూరిండ్లను పరిశీలిస్తున్న దృశ్యం

పాపన్నపేట, మార్చి 29, ప్రభాతవార్త: ప్రమాదావశాస్తు మూడు పూరిండ్లు కాలిపోయిన సంఘటన మండలంలోని బాచారం గ్రామంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం...గ్రామానికి చెందిన కిష్టమ్మ, పెంటమ్మ, స్వప్నల పూరిండ్లు పక్కపక్కనే ఉన్నాయి. బుధవారం సాయంత్రం పెంటమ్మ పూరింటికి విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో నిప్పులు అంటుకోవడంతో పక్కనే గల గుడిసెలకు సైతం అగ్ని ఆవహించింది. గ్రామస్థులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను ఆర్పే యత్నం చేసినా మంటలు అదుపులోకి రాకపోవడంతో గుడిసెలు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. విషయం తెలుసుకున్న ఇంచార్జి తహసీల్దార్ మధుసూదన్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గుడిసెల దగ్ధంతో సుమారుగా 5లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు ఇంచార్జి తహసీల్దార్ మధుసూదన్ వెల్లడించారు. బాధితులకు న్యాం చేయాలని మాజీ ఎంపిపి అధ్యక్షులు పొంగ పవిత్ర దుర్గయ్య వినతి చేశారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అధికారులు

కాశీపూర్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న అధికారుల దృశ్యం

సంగారెడ్డి టౌన్/కంది, మార్చి 29, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ హైద్రాబాద్ వారి ఆదేశాల మేరకు డిప్యూటీ జిఎం అలివేలు మంగమ్మ బుధవారం మండలంలోని కాశీపూర్ గ్రామంలోని కస్తూర్బా గాందీ పాఠశాల వసతి గృహంను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందచేస్తున్న భోజనంకై సిఎస్‌సి ద్వార విడుదల చేస్తున్న బియ్యాను, బియ్యంతో వండిన అన్నంను అధికారి పరిశీలించారు. బియ్యంతో వండిన భోజన నాణ్యతను ప్రత్యేకంగా పరిశీలించారు. బియ్యాను మిషన్ భగీరథ నీటితో కలిసి అన్నం వండాలని బాధితులకు సూచించారు. మిషన్ భగీరథ నీరు వసతి గృహానికి నిత్యం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శిని ఆదేవించారు. కార్యక్రమంలో సంగారెడ్డి, మెదక్ జిల్లాల పౌరసరఫరాల మేనేజర్లు సుగుణబాయి, శ్రీనివాస్, తహసీల్దార్, కేజిబివి పాఠశాల బాధ్యులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కంది మండలంలోని కాశీపూర్‌లోని వసతి గృహాన్ని తనిఖీ చేసిన అనంతరం జిలాలన కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోఇన ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించి బియ్యం నాణ్యతను, పాయింట్ నిర్వాహణ తీరును పరిశీలించారు.

జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా వార్షికోత్సవం

ఝరాసంగం, మార్చి 29, ప్రభాతవార్త: మండలంలోని జీర్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వార్షికోత్సవ కార్యక్రమాన్ని విద్యార్థులు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. వార్షికోత్సవాన్ని పురష్కరించుకుని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు (బతుకమ్మ నృత్యం, కృష్ణ, గోపికల నృత్యాలు)ఆకట్టుకున్నాయి. విద్యార్థులు నృత్యాల చేస్తూ ఆలపించిన పాటలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారుతి, గ్రామస్థులు వెంకట్‌రెడ్డి, సంజీవులు, రవి, రాంచంద్రయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విజయలక్ష్మి, బాగయ్య, జగదీశ్, రజిత, మమత, పాండురంగారెడ్డి, సంతోష్, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

బొంబాయి కాలనీలో పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొన్న కార్పోరేటర్ సిందు ఆదర్శ్‌రెడ్డి

పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్య పదిలం

-కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, మార్చి 29, ప్రభాతవార్త: భారతీ నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయ్ కాలనీలోని అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీ నగర్ కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి, సిడిపిఓ చంద్రకళలు మాట్లాడుతూ చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు నిత్యం ఆహారంలో భాగంగా చేర్చుకోవాలని, పౌష్టిక ఆహారంతో ఆరోగ్య పధిలంగా ఉంటుందన్నారు. పౌష్టిక ఆహారంతో రక్తంలో హెచ్‌బి 1 సరిపోయేలా ఉంటుందని, చిన్నారులు వయసుకు తగ్గట్టుగా బరువు, ఎత్తు పెరుగుతారన్నారు. 5 సంవత్సరాల లోపు చిన్నారులకు ప్రతి 2గంటలకు ఒక మారు ఆహారం తినిపించాలని, స్త్రీ లోపాల పిల్లల లోపాల రక్తహానత తగ్గించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ జ్యోతి, టీచర్లు పద్మ, మధుబాల, కల్పన, నరసమ్మ, కృష్ణవేణి, సంధ్య, తుక్కమ్మ, విజయలక్ష్మి, ఏఎన్ఎం యమున, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విద్యార్థులకు ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి సూచన

విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న బిడీఎల్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి దృశ్యం

రామచంద్రాపురం, మార్చి 29, ప్రభాతవార్త: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని బిడీఎల్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని వెలిమల గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ పోలీస్ శాఖ, షీ టీమ్స్‌లు సంయుక్తంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో సైబర్ అంబాస్టర్ పేరుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. కార్యక్రమంలో భాగంగా నలుగురు విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులకు రెడు నెలల పాటు ఆన్‌లైన్‌లో శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణా ముగింపు వేడుకలు బుధవారం నిర్వహించారు. శిక్షణ పొందిన విద్యార్థులను సైబర్ అంబాస్డర్లుగా నియమించగా బానూర్ పోలీసులు బ్యాడ్జీలను అందించారు. శిక్షణ పూర్తి చేసిన ఉపాధ్యాయులు బి పాపారావు, పి కొదండ రామారావులు మెంటర్లుగా శిక్షణ పూర్తి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాలు, బెదిరింపులు గురించి వివరించారు. విద్యార్థులు అవసరమైనప్పుడు హెల్ప్‌లైన్ నంబర్లను ఉపయనఓగించుకోవాలని సూచించారు. విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన పొంది ఉండాలన్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం రాంప్రసాద్, పోలీసు సిబ్బంది రమేష్, కవిత, హనుమంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాలతో అనుబంధాలు మెరుగు

-నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కంగ్టి, మార్చి 29, ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, కార్యకర్తలు, నాయకులు లేని పార్టీని ఊహించుకోలేమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తడ్కల్ గ్రామంలోని దేవి హాల్‌లో పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో పాలకులు పాలించిన కాలంలో కంగ్టి మండలం స్థితి గతులు, బిఆర్ఎస్ పాలనలో మండల స్థితి గతులను బేరీజు వేసుకుంటూ ప్రజ